నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం14
ఫిబ్రవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు


# బీసీలకు న్యాయం చేయకుంటే.. మూల్యం తప్పదు

**-బీసీలకు ఎమ్మెల్యే స్థానాలు కేటాయించిన వారికే మద్దతు**

**-ఒట్టూరు సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల సామాజిక రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం**

**-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తోనే బీసీలకు న్యాయమన్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు**

**-వైసీపీ కంటే ఒక సీటు అదనంగానే టిడిపిలో ప్రకటిస్తామని పేర్కొన్న టిడిపి నేతలు**

**- ఆహ్లాదకరంగా సాగిన బీసీల రౌండ్ టేబుల్ సమావేశం**



నెల్లూరు,మేజర్‌న్యూస్:వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీసీలకు ఎవరైతే అసెంబ్లీ స్థానాలు కేటాయిస్తారో బీసీ సంఘాలన్నీ ఐక్యంగా వారి విజయానికి కృషి చేయాలని బీసీల సామాజిక రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు. నెల్లూరు నగరంలోని శ్రీ రామచంద్ర కళ్యాణమండపంలో మంగళవారం బిసి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు, బీసీ సంఘాలు నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలోనే బీసీలకు సముచిత న్యాయం దక్కిందని గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైఎస్ఆర్

మిగతా 2లో

## నెల్లూరు అపోలో హాస్పిటల్ కు బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డు

**- ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అవార్డు అందుకున్న తొలి హాస్పిటల్ అపోలో**

**- అత్యాధునిక వైద్య సేవలకు గానూ జాతీయ స్థాయి అవార్డు**

**- ముంబైలో అందుకున్న డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్**



# వ్యవసాయంలో"చీడ" పురుగు.!!

**- చక్రం తిప్పుతున్న జూనియర్ అసిస్టెంట్**

**- కాలం చెల్లిన వాహనానికి సైతం బిల్లులు**

**- ఆత్మకూరు లో జీతం.. నెల్లూరులో విధులు**



నెల్లూరు ,మేజర్ న్యూస్ ఆ కార్యాలయంలో అతను చెప్పిందే వేదం.. ఏ అధికారి వచ్చిన అతని హవా సాగాల్సిందే.. అధికారులు మారుతుంటారు... కానీ నేను లోకల్ అంటాడు. కొన్నేళ్లుగా ఇతను చేస్తున్న.. అక్రమాలకు తోటి ఉద్యోగుల సైతం ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు.. వచ్చిన అధికారులను బురిడీ కొట్టించడంలోనూ దిట్ట.. ఇతనిపై దృష్టి ఉన్నత అధికారులు సారించకపోవడంతో.. ఆ శాఖలో అతను ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా సాగుతోంది.

**- వ్యవసాయ శాఖలో" చీడ" పురుగు..!!**

జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కె. సుధా చరన్ 2022 లో జరిగిన బదిలీలలో ఆత్మకూరు

మిగతా 2లో

# జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటం ఈ తరం విద్యార్థులకు వరం

**- మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**

నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్/జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండడం ఈ తరం విద్యార్థులకు ఒక వరం అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఉదయం నెల్లూరు నగరంలోని దర్గామిట్ట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన ఇన్‌స్పైర్ మనాక్ 2022%--%2023 శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ పాఠశాలలోని




విద్యార్థులు కూడా ప్రపంచంతో పోటీపడేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పుడున్న ప్రభుత్వ పాఠశాలలకు




# బీసీలకు న్యాయం చేయకుంటే.. మూల్యం తప్పదు





కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో బీసీలకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ స్థానాలు ఎన్ని కేటాయించారో వివరించారు. అలాగే బీసీలకు అభివృద్ధి కోసం అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలను ఆయన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రస్తావించారు. అనంతరం టిడిపి నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని బీసీల రాజకీయ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ చేసిన కృషిని గుర్తు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కంటే తెలుగుదేశం పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒకటి రెండు స్థానాలు అదనంగానే ఇస్తుందని స్పష్టం చేశారు. బిసి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓట్టూరు సంపత్ రాజు యాదవ్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు ఎమ్మెల్యే స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు కొన్ని బీసీలలో ఉన్న కొన్ని కులాలు అసెంబ్లీ ముఖం కూడా చూడలేదని ఆ వర్గాల నుంచి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ సీనియర్ నేత రామరాజు, బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు నాగేంద్ర , బీజేవైఎం నేత మొగరాల సురేష్, మాజీ జెడ్పీ చైర్మన్ చెంచల్ బాబు యాదవ్, బోమ్మి సురేంద్ర, పి ఎల్ రావు, బీసీవైపీ పార్టీ ప్రతినిధి ఎస్ ఎస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నుంచి కనకట్ల రఘురాం ముదిరాజ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఓత్తూరు సుధాకర్, బీసీ నేత కేవీ శేషయ్య, బీసీ నేతలు దేవరాల సుబ్రహ్మణ్యం , జనార్ధన్, కిషోర్, బీఎస్పీ నుంచి జానకిరామ్ యాదవ్, సమాజ్ వాదీ పార్టీ నుంచి దినేష్, పద్మశాలి సంఘం నుంచి సురేష్, బాలాజీ, వడ్డెర సంఘం నుంచి బెల్లంకొండ చిన్నయ్య బెల్లంకొండ వడ్డెర సంఘం నుంచి బెల్లంకొండ చిన్నయ్య బెల్లంకొండ వడ్డెర సంఘం నుంచి బెల్లంకొండ చిన్నయ్య , బెల్లంకొండ శ్రీనివాసులు, బెస్త సంఘం నుంచి విజయమ్మ, పోలిశెట్టి, బొందిలి సంఘం నుంచి తరుణ్, నాయి బ్రాహ్మణ సంఘం నుంచి కిన్నెర మాలకొండయ్య, శ్రీకుమార్, మొదలియార్ నుంచి రామచంద్రయ్య, బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మాల్యాద్రి, గౌడ సంఘం నుంచి జానా రామచంద్రయ్య, చేనేత సంఘాల నుంచి కేవీ శేషయ్య, వెంకట రమణయ్యా, తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయంలో"చీడ" పురుగు.!!

మార్చారు. అయితే అక్కడ ఉద్యోగం చేయడం ఆయనకు నచ్చలేదు. దీంతో జిల్లా అధికారుల అండదండలతో తిరిగి డిప్యూటేషన్ పై జిల్లా కార్యాలయం లో తిష్ట వేశాడు. అప్పటి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు ఇతని ని లైజన్ అధికారిగా నియమించారు. డిప్యుటేషన్ పీరియడ్ కేవలం ఆరు నెలలు మాత్రమే.. కానీ ఆరు నెలలు మూసిన డిప్యూటేషన్ పై ఇక్కడే కొనసాగుతున్నాడు. అతని పేరు మాత్రం కార్యాలయ హాజరు పట్టికలో ఉండదు. అయితే ఇక్కడే పనిచేస్తున్నట్టు డ్యూటీ సర్టిఫికేట్ క్రియేట్ చేశాడు. జీతం మాత్రం ఆత్మకూరు కార్యాలయం నుండి డ్రా చేస్తున్నాడు. వాస్తవంగా డిప్యూటేషన్ పై ఉండే సిబ్బంది ఎస్టాబ్లేషన్ సెక్షన్-2 నుండి డ్యూటీ సర్టిఫికేట్ వెళ్లాల్సి ఉంటుంది. కానీ ఇతను మాత్రం నేరుగా అతనే సంతకం పెట్టుకొని, ఆత్మకూరుకు పంపుతున్నట్లు సమాచారం. ఈ తతంగం అంతా బహిరంగ రహస్యమే అయినప్పటికీ.. ఉన్నతాధికారులు మాత్రం ఇతని విషయంలో జోక్యం చేసుకోకపోవడం గమనార్హం.

**- కాలం చెల్లిన వాహనానికి సైతం బిల్లులు..!**

జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో రెండు వాహనాలు ఉన్నాయి. ఒకటి జిల్లా అధికారి వినియోగిస్తుండగా.. మరొకటి మూలన పడి ఉంది. గతంలో డి ఏ ఓ గా పనిచేసిన సుధాకర్ రాజు ఆ రెండు వాహనాలకు సంబంధించి రిపేర్లు, ఇంధనం ఖర్చులు డ్రా చేసినట్లు ఆరోపణలు అప్పట్లో గుప్పుమన్నాయి. కాగా ఆయనపై వివిధ అవినీతి ఆరోపణల రావడంతో ప్రస్తుత కలెక్టర్ వ్యవసాయ శాఖ కమిషనర్ కు సరెండర్ చేసిన విషయం తెలిసిందే. కార్యాలయంలో పేరుకే రెండు వాహనాలు.. కానీ డ్రైవర్ మాత్రం ఒక్కడే.. ఇకనైనా దీనిపై ఉన్నత స్థాయి అధికారులు విచారణ జరిపితే మరిన్ని వాస్తవాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

# జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటం ఈ తరం విద్యార్థులకు వరం



ఉన్న తేడాను అందరూ గమనించాలన్నారు. ఎవరూ ఊహించని విధంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయన్నారు. డిజిటల్ విద్యాబోధన, ఫర్నీచర్, పరిశ్రుభమైన టాయిలెట్స్, నోట్ బుక్స్, పుస్తకాల పంపిణీ, నాణ్యమైన భోజనం, షూలు, బెల్టు, యూనిఫాం ఇలా విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పోటీపడేలా చేసిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని లక్షలాది రూపాయల ఖర్చుతో కూడిన, కార్పొరేట్ విద్యాసంస్థలకే సాధ్యమయ్యే ఐబి విద్యను మన ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టి మన విద్యార్థుల స్థాయిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన సీఎం జగన్ అని కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు తమ ప్రతిభాపాఠవాలను మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాస్థాయి శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రదర్శనల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా జిల్లా కీర్తిప్రతిష్టలను రెపరెపలాడిరచాలని మంత్రి పిలుపునిచ్చారు.

**ప్రపంచంలో పోటీపడేలా మన విద్యార్థులకు అన్ని సౌకర్యాలు**

%--%మేయర్ స్రవంతి, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రపంచంలో పోటీపడేలా అత్యాధునిక మౌలిక వసతులను కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని మేయర్ స్రవంతి, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ తెలిపారు. విద్యార్థులకు ప్రయోగాలకు ముందుగా రూ.10వేలు అందించి శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రదర్శనల పట్ల వారికి ఆసక్తి పెంచి, వారిలోని ప్రతిభాపాఠవాలను వెలికితీయడమే లక్ష్యంగా ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులందరూ ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకుని సరికొత్త ఆవిష్కరణలతో రాణించాలని పిలుపునిచ్చారు. తొలుత జిల్లా విద్యాశాఖాధికారి రామారావు మాట్లాడుతూ జిల్లాలో 154 ప్రాజెక్టులను ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాస్థాయిలో ఎంపికైన 16 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో ప్రదర్శిస్తామని, అక్కడ నుంచి దేశస్థాయిలో ప్రదర్శనకు ఎంపిక అవుతాయన్నారు. విజేతలకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు మంచి ప్రోత్సాహాలను అందిస్తాయిన ఆయన చెప్పారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్ర సాంకేతిక ప్రదర్శనలను మంత్రి వీక్షించి, వాటి వివరాలు, ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అనంతరం భారతరత్న స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసిన మంత్రి, ప్రజాప్రతినిధులు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ రహీమ్, జిల్లా విద్యాశాఖాధికారి పి. రామారావు, సమగ్ర శిక్ష ఏపిసి ఉషారాణి, డిప్యూటీ డిఇవోలు లక్ష్మీ ప్రసన్న, రఘురాం, శ్రీనివాసులు, హెచ్ఎం పి.వి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు అపోలో హాస్పిటల్ కు బెస్ట్

# మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డు

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ కు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇప్పటి వరకూ ఏ హాస్పిటల్ అందుకోని జాతీయ స్థాయి బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డును సొంతం చేసుకుంది. భారతదేశ వైద్య రంగంలో అత్యుత్తమైన సేవలను అందించే హాస్పిటల్స్ ను గుర్తించి అవార్డులు అందజేసే మెడికల్ అలర్ట్స్ సంస్థ ఈ అవార్డును అందజేసింది. ముంబై కేంద్రంగా సేవలను అందించే మెడికల్ అలర్ట్స్ సంస్థ ప్రతీ ఏడాది జాతీయ స్థాయిలో అత్యుత్తమ వైద్య సేవలను అందించే హాస్పిటల్స్ ను గుర్తించి వివిధ విభాగాల్లో అవార్డులను ప్రధానం చేస్తుంది. న్యూ ఇండియా అష్యూరెన్స్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ ఈ అవార్డులను స్పాన్సర్ చేస్తుంది. అనుభవజ్ఞులైన వైద్యులు, విజయవంతమైన శస్త్ర చికిత్సల సంఖ్య, సాంకేతిక పరంగా రోగుల యొక్క సంతృప్తి ఆధారంగా మెడికల్ అలర్ట్స్ సంస్థ హాస్పిటల్స్ కు అవార్డులను ప్రధానం చేస్తుంది. ఈ క్రమంలో నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ జాతీయ స్థాయి బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డుకు ఎంపికైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకూ ఏ హాస్పిటల్ ఈ అవార్డుకు ఎంపిక కాలేదు. మొట్ట మొదటి సారిగా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ ఎంపికైంది. ఈనెల 2వ తేదీనా ముంబైలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్ పాల్గొని, జాతీయ స్థాయి బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో జరిగిన మీడియా సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్, యూనిట్ హెడ్ బాలరాజు మాట్లాడారు. నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ కు జాతీయ స్థాయి అవార్డు దక్కడం ఆనందంగా ఉందన్నారు. ఏపి రాష్ట్ర చరిత్రలో ఈ ఘనత ఇప్పటి వరకూ ఎవ్వరికీ దక్కలేదని ఒక్క అపోలో హాస్పిటల్ కు మాత్రమే దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. మెట్రో నగరాలకు ధీటుగా నెల్లూరు అపోలో హాస్పిటల్ లోని అన్నీ విభాగాలకు అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారని, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అత్యుత్తమైన వైద్య పరికరాలు తమ హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. దేశ స్థాయిలో ఎక్కడా లేని విధంగా నెల్లూరు అపోలో హాస్పిటల్ లో అనేక క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలియజేశారు. అత్యుత్తమ వైద్య సేవలను అందించడమే కాకుండా రోగులు సంతృప్తి పడే విధంగా తమ వైద్య సిబ్బంది తమ సేవలను అందిస్తున్నారని, అవార్డు రావడానికి కారణమైన వైద్యులు, వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

### అంబేద్కర్ నగర్లో జనసేన.... బాబు భవిష్యత్ గ్యారెంటీతో జనసేన గడపగడపకు



**దక్కిలి మేజర్ న్యూస్ :** దక్కిలి మండలం అంబేద్కర్ నగర్ లో జనసేన వెంకటగిరి సమన్వయకర్త గూడూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జనంలోకి జనసేన, బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగన్ పాలనలో అభివృద్ధి లేదన్నారు. అంబేద్కర్ నగర్లో డ్రైనేజ్, సిమెంట్ రోడ్లు, వీధిలైట్లు లేకుండా ఉన్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వ ఇంటి స్థలాలు, ఇల్ల నిర్మాణం ఇవ్వలేదనివారు ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు సమస్య పరిష్కారం కావాలంటే జనసేన టిడిపికి ప్రజలు అధికారం ఇవ్వాలన్నారు, మీరు పార్టీల ఉమ్మడి ప్రణాళికతో వారు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దక్కిలి జనసేన అధ్యక్షులు మనుబోలు సాయి, బండారు వెంకటేశ్వర్లు, సుధీర్,బొనిగిలా వెంకటేశ్వర్లు,నాఊరు హరీష్,రాజేష్,అన్వేష్,జంగిటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

## - పోర్టు సి ఓ ఓ రాజన్ బాబు



**ముత్తుకూరు ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్)** కృష్ణపట్నం పోర్టు సి ఓ ఓ రాజన్ బాబు ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. మంగళవారం కృష్ణపట్నం పోర్టు గోపాలపురం లోని సివిఆర్ కాంప్లెక్స్ హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నారాయణ హాస్పిటల్ వైద్యుల సహకారంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారని పోర్టు సీఈవో తెలిపారు. ఉద్యోగులు కార్మికుల ఆరోగ్యమే లక్ష్యంగా భావించి పోర్ట్ లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగులకు ఉచిత వైద్యం అందించి సేవలు చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉద్యోగస్తులు సుమారు 265 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, సి హెచ్ ఎస్ హెడ్ వేణుగోపాల రెడ్డి, రమేష్ బాబు, రాజేష్ రంజన్, మనోహర్ బాబు, వివిధ విభాగాల నుండి హెచ్ ఓ డి లు, కోర్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### కొండ,మిట్ట,గట్టు దోచేందుకు కాదేది అనర్థం ఈ వైసీపీ ప్రభుత్వం లో



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్** దేవరపాళెం గ్రామం అక్రమంగా మట్టి తరలింపు ఖండిస్తూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లో సామాన్యులు ఒక ట్రాక్టర్ మట్టి కావాలంటే అనుమతులు కేసులు, ఫైనులు విధించే ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎవరి అనుమతులకు లోబడి ఇంత మట్టిని ఇక్కడి నుంచి ఎక్కడికి తరలించారు ఏ అవసరం నిమిత్తం తరలించారు అనేది సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఉంది దాదాపు 500 పెద్ద ట్రక్కులు ఒక్కొక్క ట్రక్కు పన్నెండు వేల రూపాయలు వేసుకున్నా 60 లక్షల రూపాయల రెవిన్యూ ను ఇక్కడినుంచి తరలించబడి ఉన్నారు దాదాపు ఆరు ఎకరాల మేర 15 అడుగుల లోతు పై బడి అక్రమంగా తవ్వి తరలించి ఉన్నారు ఎక్కడైనా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని అధికారులు తెలియజేస్తే తవ్వుకుంటే ప్రాబ్లం ఏమిటి అని అడిగే అధికారులు ఈ 60 లక్షల రెవిన్యూ ప్రజా సంపద ఏమైందో తెలుపగలరు ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గ్రామ నిధులు ఖాళీ చేసి గ్రామాల సహజ వనరులు దోచుకు తింటున్న అధికారులందరూ వేడుక చూస్తున్నారు జరుగుతున్న దోపిడీని ప్రజలందరూ గుర్తెరిగి ప్రజా ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతూ జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణ లో భాగంగా సహజ వనరులు కాపాడే బాధ్యత తీసుకుంటామని తెలియజేశారు.

# పవన్ ఆశయాల మేరకు పనిచేస్తాం

**గూడూరు, మేజర్‌న్యూస్** ఉన్నతమైన ఆశయాలతో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని ఎర్పాటు చేసి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన అశయ సాధనకు ఉడతా భక్తి సాయంగా స్నేహితులుగా ఉన్న మేము పని చేస్తున్నామని జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిత్తలూరు సుందర రామిరెడ్డి, అనురూప్‌లు కోరారు. మండగళవారం చిల్లకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పవన్ కళ్యాణ్ టీడీపీతో కలిశారని నియోజకవర్గంలో జనసేన నాయకులు పూర్తి సమన్వయంతో పనిచేస్తారన్నారు. జనసేన పార్టీ క్యాడర్ తో చిన్న పొరపొచ్చాలు ఉంటే టిడిపి నాయకులకతో సమన్వయం చేసి ముందుకు నడుస్తామని సునీల్‌కుమార్ తెలిపారు. జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ పొత్తులు, సీట్లు విషయం పూర్తిగా పవన్ కళ్యాణ్ నిర్ణయమని, ఆయన ఆదేశాల మేరకు గూడూరులో ఉమ్మడి అభ్యర్థిని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని అందుకు అనుగుణంగా జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన రాయలసీమ జోన్ 1 కన్వీనర్ కొట్టే వెంకటేశ్వర్లు, గూడూరు జనసేన టీడీపీ



కార్యక్రమాల పిఓసీ కె మోహన్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దిసెట్టి ఇంద్రవర్ధన్, కుందర్తి నాగార్జున, అలిమేలు రాజశేఖర్, సనత్ కుమార్, అవినాష్, శంకర్ నాయకులు ఓంకార్, విజయ్, తిరుపాలు, చెంచు కృష్ణయ్య పరిమళ సాయి, కృష్ణ, మందపాటి మురళి రెడ్డి, శ్రీకిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, వరదారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఉక్కిరెడ్డి మధుసూధన్ రెడ్డి, జి పోలయ్య, డీ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన

**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు మున్సిపల్ పరిధిలోని 18వ వార్డ్, వాములమిట్ట ఏరియా నందు "గడప గడపకు" నిధులతో సిమెంట్ రహదారి నిర్మాణానికి శాసనమండలి విప్ మేరుగ మురళీధర్ శంఖుస్థాపన చేశారు. మంగళవారం ఉదయం జరిగిన కార్ర్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ తాళు ్లరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో 9 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మేరుగ మురళిధర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అటు సంక్షేమాన్ని ఇటు అభివృధినీ రెండు జోడెద్దులుగా పరుగెత్తిస్తోన్నారని అన్నారు. ఈ క్రమంలో లోనే "గడప గడపకు వైఎస్సార్సీపీ " కార్యక్రమం నిర్వహించి అవసరమైన ప్రతిచోట కాలువలు రోడ్లు వేస్తున్నారని అన్నారు. సిఇసి సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి కోసం ప్రతి సచివాలయంకి 20 లక్షల రూపాయలు మంజూరు చేశారని ఆ నిధులతో ఈ రోజు ఈ 18 వ వార్డు లో సిమెంట్ రోడ్డు ప్రారంభిస్తున్నామని చెప్పారు. మిగతా సచివాలయం పరిధిల లోని నాయకులు తమ వార్డులలో అవసరమైన రోడ్లు ఎలక్షన్ కోడ్ వచ్చేలోపల ప్రారంభించుకోవాలని చెప్పారు. ఆనంతరం మీరారెడ్డి మాట్లాడుతూ మంజూరు చేసిన పనులు మున్సిపల్ అధికారులు త్వరగా ప్రారంభించాలని, ప్రతి పని నాణ్యంగా ఉండేలా చూడాలని కోరారు.



ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు బోమిడి శ్రీనివాసులు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ ప్రసాద్ రెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, నాయకులు సురేష్ రెడ్డి,పూర్ణ, అనీల్ యాదవ్, పెంచలయ్య గౌడ్, గోపి యాదవ, శశి ,రసూల్, చందు, బాలాజి, దీపు, సుబ్రహ్మణ్యం, కుమార్, రమణయ్య, బెనర్జీ, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ సుమన్ రెడ్డి మరియు ఆ వార్డు మహిళలు, ప్రజలు పాల్గొన్నారు

# కొండ,మిట్ట,గట్టు దోచేందుకు కాదేది అనర్థం ఈ వైసీపీ ప్రభుత్వం లో

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్** దేవరపాళెం గ్రామం అక్రమంగా మట్టి తరలింపు ఖండిస్తూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లో సామాన్యులు ఒక ట్రాక్టర్ మట్టి కావాలంటే అనుమతులు కేసులు, ఫైనులు విధించే ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎవరి అనుమతులకు లోబడి ఇంత మట్టిని ఇక్కడి నుంచి ఎక్కడికి తరలించారు ఏ అవసరం నిమిత్తం తరలించారు అనేది సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఉంది దాదాపు 500 పెద్ద ట్రక్కులు ఒక్కొక్క ట్రక్కు పన్నెండు వేల రూపాయలు వేసుకున్నా 60 లక్షల రూపాయల రెవిన్యూ ను ఇక్కడినుంచి తరలించబడి ఉన్నారు దాదాపు ఆరు ఎకరాల మేర 15 అడుగుల లోతు పై బడి అక్రమంగా తవ్వి తరలించి ఉన్నారు ఎక్కడైనా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని అధికారులు తెలియజేస్తే తవ్వుకుంటే ప్రాబ్లం ఏమిటి అని అడిగే అధికారులు ఈ 60 లక్షల రెవిన్యూ ప్రజా సంపద ఏమైందో



తెలుపగలరు ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గ్రామ నిధులు ఖాళీ చేసి గ్రామాల సహజ వనరులు దోచుకు తింటున్న అధికారులందరూ వేడుక చూస్తున్నారు జరుగుతున్న దోపిడీని ప్రజలందరూ గుర్తెరిగి ప్రజా ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతూ జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణ లో భాగంగా సహజ వనరులు కాపాడే బాధ్యత తీసుకుంటామని తెలియజేశారు.

### పోలేరమ్మ చల్లని దీవెనలు రాష్ట్ర ప్రజల పై ఉండాలి : సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**పొదలకూరు మేజర్ న్యూస్..** పట్టణంలోని శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ కు పొదలకూరు మేజర్ పంచాయతీ పరిధిలోని చిట్టే పల్లి గ్రామస్తులు నిర్వహించిన గ్రామ పొంగళ్ల లో మంగళవారం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా పోలేరమ్మను దర్శించుకుని, మొక్కులు తీర్చుకునే భక్తుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు తగిన విధంగా అమ్మవారి భక్తులు, గ్రామ పెద్దలు ఆలయాన్ని అభివృద్ధి చేశారన్నారు.అమ్మవారి దీవెనలు చల్లని చూపు రాష్ట్ర ప్రజలకు ఉండాలని, పాడి పంటలు పండి సుభిక్షంగా ఉండే రామరాజ్యం రావాలని ఆయన కోరారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాయకులు తలచీరు మస్తాన్ బాబు, బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు, బక్కయ్యనాయుడు, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, అక్కెం సుధాకర్ రెడ్డి, హనుమారెడ్డి, పల్లారపు కృష్ణ ,కలిచేటి ప్రభాకర్ రెడ్డి ,వెన్నపూస రాజశేఖర్ రెడ్డి ,సాధం గిరి , చిరంజీవి నాయుడు, గొర్ల.సుధాకర్ నాయుడు, కామినేని మల్లికార్జున్ నాయుడు, బెల్లంకొండ మస్తానయ్య, దేవినేని శరత్, బోగోలు భాస్కర్ రెడ్డి, గంటా మల్లికార్జున్ యాదవ్, కొంగి వెంకటరమణయ్య, మస్తానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, JAIN POOJA MADANLAL D/o MADANLAL (Old Name) Bearing Passport No. R2108554 resident of D.No. 14-1-230, Devireddy Vari Street, Kapu Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as POOJA ROCHEK JAIN W/o KISHORE ROCHEK KUMAR JAIN (New Name)

### వాటర్‌ప్లాంటును పరిశీలించిన కమీషనర్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని తాగునీటి ప్లాంటును మంగళవారం మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా పరిశీలించారు. ఆయన 10రోజులుక్రితమే ఇక్కడ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించగా ఈప్లాంటును పరిశీలించడం ఇది రెండవసారి కావడం గమనార్హం. ఇది ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు తాగునీరందించే బృహత్తర ప్లాంటు.గతవారం ఆయన పరిశీలించిన సమయంలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండగా వెంటనే ఆయన స్పందించడంతో పారిశుధ్యం మెరుగుపరిచారు. దాంతో వాటర్‌ప్లాంటు సిబ్బందిని కమీషనర్ అభినందించారు. క్రమం తప్పకుండా నీటిని శుద్ధిచేసి ప్రజలకు అందించాలని, సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన వారికి సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, ఏయి జూపల్లి ప్రసాద్, మున్సిపల్ ఆర్ఐ సయ్యద్ ఖాసిమ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద క్రీడాకారుడికి "తారక్" ఆర్థికసాయం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ఏసిఎస్ఆర్‌కాలనీకి చెందిన ఆర్థికవెసులుబాటు లేని ఒక క్రీడాకారుడు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థికసాయాన్ని పట్టణానికి చెందిన యువపారిశ్రామికవేత్త, బిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి సమకూర్చారు. క్రీడాకారుడు సాయికిరణ్ అనే యువకుడు మాస్టర్‌లార్ట్స్‌లో భాగమైన పెన్‌కాక్‌సిలాత్ అనే క్రీడలో తర్ఫీదు పొంది ఆడుతుండేవాడు. ఆయన ఆ క్రీడలో అత్యంత ప్రతిభ చూపి జాతీయస్థాయిలో ఒక కాంస్యపతకం, దక్షిణభారతస్థాయిలో నాలుగు స్వర్ణపతకాలు సాధించాడు. మళ్ళీ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభించింది. మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఈ పోటీల్లో సాయికిరణ్ పాల్గొనాల్సి ఉండగా ఆయన ఆర్థిక వెసులుబాటులేక ఇబ్బందిపడసాగగా ఈ విషయాన్ని స్థానిక రెడ్‌క్రాస్‌సొసైటి ప్రతినిధి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయఅవార్డు గ్రహీత మొహ్మద్ సాధిక్‌హుస్సేన్ గుర్తించి తారక్‌నాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే దయార్ద్రహృదయంతో స్పందించిన తారక్‌నాథ్‌రెడ్డి తన దాతృత్వంతో క్రీడాకారుడిని ప్రోత్సహించాలని భావించారు. మహారాష్ట్రలో జరుగనున్న జాతీయక్రీడాపోటీలకు వెళ్ళేందుకు అవసరమైన ఆర్థికసాయాన్ని సాధిక్‌హుస్సేన్ ద్వారా సాయికిరణ్‌కు అందజేశారు. తనను ప్రోత్సహిస్తూ తనకు ఆర్థికచేయూతనిచ్చిన తారక్‌నాథ్‌రెడ్డికి సాయికిరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, యత్నించిన సాధిక్‌హుస్సేన్‌కు కూడా ధన్యవాదాలు తెలిపారు.

# జర్నలిస్టుల ఇంటినివేశనస్థలాల మంజూరుకు ప్రత్యేక కృషి

### -సంక్షేమం లక్ష్యం

### -ఏపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రధానంగా ఇంటినివేశనస్థలాల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధతో కృషిచేస్తామని ఆంధ్రప్రదేశ్‌యూనియన్ ఆఫ్ వర్కింగ్‌జర్నలిస్ట్ (ఏపియుడబ్ల్యుజె) జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, జిల్లా జర్నలిస్టుల ఇంటిస్థలాల ఎంపికకమిటీ సభ్యులు వల్లూరు వెంకటేశ్వర్లు, సి.హెచ్.మస్తాన్‌రెడ్డిలు పేర్కొన్నారు. వారు మంగళవారం జర్నలిస్టుల ఇంటినివేశనస్థలాల ప్రతిపాదనల సమీక్ష కోసం ఆత్మకూరుకు విచ్చేశారు. ఆర్డీవో అందుబాటులో లేనందున ఫోన్‌ద్వారా మాట్లాడారు. అనంతరం మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సమావేశంలో వారు ప్రసంగించారు. ఇంటినివేశనస్థలాలకు దరఖాస్తులు చేసిన జర్నలిస్టులు హాజరుకావాగా వారినుద్దేశించి వెంకటేశ్వర్లు, మస్తాన్‌రెడ్డిలు ప్రసంగిస్తూ దరఖాస్తుల పరిశీల జరుగుతుందని, త్వరలో సమావేశం జరుగుతుందని, అక్కడ కలెక్టర్ దృష్టికి అందరి విషయం చర్చిస్తామని, జిల్లాలో జర్నలిస్టులందరికీ స్థలాలు మంజూరుకావాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమవంతుగా ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. దాంతోపాటు ఏపియుడబ్ల్యుజె ప్రాంతీయసమావేశం త్వరలో ఆత్మకూరులో నిర్వహించే విషయం కూడా వారు చర్చించారు. త్వరలో సమావేశం నిర్వహించేందుకు అందరూ సమైక్యతతో ఏర్పాటు చేయాలని వారు కోరారు. జర్నలిస్టులందరూ ఐక్యతగా ఉంటేనే ఏదైనా సాధించుకోగలమని కూడా వారు అభిప్రాయపడ్డారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు మంజూరుకు కూడా తమవంతుగా ప్రత్యేకంగా కృషిచేశామని, ఇంకా ఎవరైనా అర్హులుంటే తమ దృష్టికి తేవాలని కూడా వెంకటేశ్వర్లు, మస్తాన్‌రెడ్డిలు కోరారు. ఈసందర్భంగా ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ సోమా వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో జర్నలిస్టులు వల్లూరు వెంకటేశ్వర్లును, సి.హెచ్.మస్తాన్‌రెడ్డిని శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో ఆత్మకూరు ప్రాంత జర్నలిస్టులు పొర్లపల్లి రవికుమార్‌రెడ్డి, షేక్ కరిముల్లా, సి.హెచ్.వి.సుబ్బారావు(బాబు), రేవూరు రమణారెడ్డి, సంజీవమూర్తి, ఏ.సుకుమార్, షేక్ షుకూర్, ఎం.డి.రహమత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఒప్పందాల జివో విడుదల చేయాలి





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రప్రభుత్వం మున్సిపల్ కార్మికులతో ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందాలకు సంబంధించి జివో విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ& మున్సిపల్ వర్కర్స్‌యూనియన్(ఏఐటియుజి అనుబంధం) నాయకులు జె.నాగరాజు, బి.హజరత్తయ్య, మునీర్‌బాబు తదితరులు డిమాండ్ చేశారు. తమ కోర్కెల సాధనకోసం వారు గత నెలలో సమ్మె చేయగా ప్రభుత్వం యూనియన్‌నేతలతో చర్చలు జరిపి కొన్ని హామీలు ఇవ్వడంతో వారు సమ్మె విరమించిన విషయం తెల్సిందే. ఆ హామీలను జివోరూపంలో వెంటనే విడుదల చేసి అమలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుతో ఆత్మకూరులో మంగళవారం ధర్నా, ర్యాలీ నిర్వహించిన అనంతరం మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లాకు ఒక వినతిపత్రం అందజేశారు. తమ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని వారు కమీషనర్‌ను కోరారు. తనవంతుగా ఈవిన్నపాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని ఫజులుల్లా హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.చెంచయ్య, టి.నాగార్జునరావు, ఎన్.కిరణ్, ఎస్.వెంకటేశ్వర్లు, షేక్ కరిముల్లా, పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే "మేకపాటి" పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెంలో ఈనెల16వతేదీన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పర్యటించనుండగా ఆ ఏర్పాట్లను మంగళవారం మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా, ఆ వార్డు కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడులు పరిశీలించారు. విక్రమ్‌రెడ్డి విజయాభవయాత్రలో భాగంగా నెల్లూరుపాళెంలో పర్యటించనున్నారు. ఇదే సందర్భంగా 21లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంటురోడ్లు, సైడుకాలువలను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రారంభించనున్నారు. దాంతో ఆ రోడ్లు, కాలువలను వారు పరిశీలించి ఎక్కడ ప్రారంభించాలి, ఎక్కడ శిలాఫలకం వేయాలని అనే ఏర్పాట్లను కూడా పరిశీలించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏయి జూపల్లి ప్రసాద్, ఆర్ఐ సయ్యద్ ఖాసిమ్ తదితరులు పాల్గొన్నారు.



# జె ఇ ఇ మెయిన్ ఫలితాలలో విశ్వ సాయి విజయభేరి.

**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** జె ఇ ఇ మెయిన్ ఫలితాలలో విశ్వ సాయి జూనియర్ కళాశాలకి చెందిన 96 మందికి పైగా విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ పర్సంటైల్ సాధించారు. ఈ సందర్భంగా విశ్వ సాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూదివ్యశ్రీ జాతీయస్థాయిలో 97.82 పర్సంటైల్, యశ్వంత్ జాతీయస్థాయిలో 97.52 పర్సంటైల్ సాధించారు. 14 మంది విద్యార్థులు 90 కంటే ఎక్కువ పర్సంటైల్ తో, 47 మంది విద్యార్థులు 80 పర్సంటైల్ కంటే ఎక్కువ పర్సంటైల్ తో గొప్ప ప్రతిభ కనబరచారని తెలిపారు. ఈ విజయాలకు కారణం విద్యార్థుల నిరంతర కృషి, అధ్యాపకుల పర్యవేక్షణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ సాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.





## గ్రామీణ రోగులకు ప్రభుత్వవైద్య సేవలు ఎంతో ఉపయోగపడుతున్నాయి- డాక్టర్ చంద్రకళ



**సూర్య (మేజర్) న్యూస్ దొరవారిసత్రం:-**గ్రామీణ పేద రోగులకు సైతం ప్రభుత్వం అందించే వైద్య సేవలు బాగా అందుతున్నాయని వైద్యాధికారిణి చంద్రకళ అన్నారు. ప్రభుత్వం తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఏకొల్లు గ్రామపంచాయతీ, హెల్త్ క్లినిక్ పరిధిలో మంగళవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ వీరభద్రయ్య, జనరల్ ఫిజిషన్స్ స్టీఫెన్ నవీన్, చంద్రకళ, వచ్చిన రోగులను పరీక్షించే అవసరమైన మందులను అందించారు. ప్రత్యేకించి కంటి సంబంధ సమస్యలపై ఆప్తమాల జస్ట్ లలిత్ కుమార్ దృష్టిలోపం ఉన్న వారిని పరీక్షించే వారికి అవసరమైన అద్దాలను అందించేందుకు సిఫారస్తు చేశారు. బిపి షుగర్ రోగులకు పరీక్షలు నిర్వహించి వారిలో ఉన్న పాలు అనుమానాలను నివృత్తి చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష మంచి ఆరోగ్య పథకమని, దీని ద్వారా ఎందరో రోగులు ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి లేకుండా వారి ఇంటి వద్దనే వైద్యం అందించే అవకాశం కలిగిందని డాక్టర్లు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామయ్య, వైద్యాధికారి చైతన్య, పి హెచ్ ఎన్ పద్మావతి, సూపర్వైజర్స్ గోపి కిరణ్, మైధిలి, ఎం ఎల్ హెచ్ పి లు ఏఎన్ఎమ్ లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలుపాల్గొన్నారు.

## "కృష్ణపట్నం పోర్టుకి చేరుకోనున్న కంటైనర్ వెజల్" "ఫలించిన కాకాణి కృషి"

### "కృష్ణపట్నం పోర్టు యాజమాన్యానికి మంత్రి కాకాణి ధన్యవాదాలు"



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** "కృష్ణపట్నం పోర్టు లో కంటైనర్ టెర్మినల్ కార్యకలాపాలు కొనసాగిస్తామని, వెజల్స్ తెప్పించేందుకు కృషి చేస్తామని ప్రకటించిన మంత్రి కాకాణి ప్రయత్నంలో భాగంగా త్వరలోనే వేయి కంటైనర్ ల సామర్థ్యంతో కృష్ణపట్నం కు చేరుకోనున్న భారీ కంటైనర్ వెజల్""తన విజ్ఞప్తిని మన్నించి కృష్ణపట్నం యాజమాన్యం వెజల్ తీసుకొచ్చేందుకు చేపట్టిన చర్యలకు మంత్రి కాకాణి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు""సర్వేపల్లి ప్రజల ఇంటి బిడ్డగా ప్రతి విషయంలో అండగా నిలిచేందుకు తాను శాయ శక్తుల కృషి చేస్తానని పేర్కొన్న మంత్రి కాకాణి"

# పేదింటి భవిష్యత్తును గొప్పగా మార్చే సుపరిపాలన అందించడమే తెలుగుదేశం లక్ష్యం.

### గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం. సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తాం.చంద్రబాబును ఆశీర్వదించండి.తెలుగుదేశం పార్టీని గెలిపించండి. మెట్టులో ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో కిషోర్ నాయుడు.



**చిట్టమూరు మేజర్ న్యూస్**పేదల భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్ది,సుపరిపాలనే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేస్తామని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు.పార్టీ ఇన్చార్జి,గూడూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు మంగళ వారం వారం మండలంలోని మెట్టులో పార్టీ సీనియర్ నాయకులు పుచ్చలపల్లి శ్రీనివాసులు రెడ్డి,ఉడత శ్రవణ్,చల్లా పురుషోత్తం,శివ,స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించి,కర పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తేదేపా ప్రభుత్వ హయాంలో గూడూరు నియోజకవర్గాన్ని 2వేల కోట్ల రూపాయలకు పైగా నిధులతో మాజీ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ గూడూరు నియోజక వర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పని చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి మాయమాటలకు మోసపోవద్దన్న ఆయన గ్రామీణ ప్రాంత పేదలు,సామాన్యుల జీవన ప్రమాణాల మెరుగు,అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.సూపర్ సిక్స్ పథకాలను పారదర్శకంగా అమలు చేసి,పేదల అభ్యున్నతికి పని చేస్తామన్నారు.2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ఆశీర్వదించి,తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు, తిరుపతి పార్లమెంటరీ రైతు అధికార ప్రతినిధి మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, అరవ-పాలెం సర్పంచ్ రాజేష్ రెడ్డి,బీసీ,ఎస్సీ సెల్ అధ్యక్షులు కాపులూరు చెంచురామయ్య, కల్లూరు మణి,నాయకులు బి ఆంకయ్య,అంకబాబు,బల్లి ఉదయ్ లతోపాటు నాయకులు,కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# పేదల ఆర్థిక ప్రగతికి బాటలు.. తెదేపా సూపర్ సిక్స్ పథకాలు: ఆరూరు గిరిబాబు నాయుడు

### ఆరూరులో తెలుగుదేశం మెజారిటీకి తిరుగులేదు,ప్రత్యర్థి ఎవరైనా ప్రభంజనం ఆగదు. ఆరూరు.. అదే జోరు ప్రచార హోరు.



తెలుగుదేశం సూపర్ సెక్స్ పథకాలు పేదల అభివృద్ధికి ఆర్థిక బాటలు వేస్తాయని తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడు పేర్కొన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ గూడూరు ఇన్చార్జ్,మాజీ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి ఏటా 15 వేల రూపాయలు,ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతినెల 1500 రూపాయలు, అన్నదాతకు ఏటా 20 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పన,3వేల రూపాయల నిరుద్యోగ భృతి,దీపం పథకం ద్వారా సంవత్సరానికి నాలుగు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు మినీ మేనిఫెస్టోను వివరించారు.సూపర్ సిక్స్ పథకాలతో పాటు సంక్షేమం, అభివృద్ధే అజెండగా తెలుగుదేశం పాలన ఉంటుందన్న ఆయన బాబు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫ్యాను గాలి లోనూ సైకిల్ స్పీడ్ పెంచి చారిత్రాత్మక విజయాన్ని అందించిన స్థానిక నాయకుల ఐకమత్యం,ప్రజాధరణ,పేదల ఆదరాభిమానాలు,సమన్వయంతో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం అంతకుమించి మెజారిటీ సాధిస్తామని,ప్రత్యర్థి ఎవరైనా ప్రభంజనం ఆగదని ధీమా వ్యక్తం చేశారు.తెదేపా నిర్ణయాత్మక శక్తిగా ఆరూరులో క్రియాశీలకంగా పార్టీ మరింత బలోపేతానికి ప్రణాళికబద్ధంగా,నిర్మాణాత్మకంగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ గూడూరు నియోజక వర్గ యువత ఉపాధ్యక్షులు కావలి శివరెడ్డి,సీనియర్ నాయకులు కంటేపల్లి వెంకటరమణయ్య (దేవుడు),పల్లం గిల్లయ్య,ముత్తు రాజ,కాకి ఏడుకొండలు,స్థానిక నాయకులు,కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# టిడిపి నేత కంకణాల రామ్మోహన్రావుకు నివాళులర్పించిన మాజీ మంత్రి పరసారత్నం

**తిరుపతి జిల్లా ఓజిలి సూర్య మేజర్ న్యూస్** ఓజిలి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కంకణాల రామ్మోహన్రావు కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ మంత్రి పరసా వెంకటరత్నం నివాళులు అర్పించారు.సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కంకణాల రామ్మోహన్రావు సోమవారం కన్నుమూశారన్న విషయం తెలుసుకున్న పరసారత్నం ఓజిలి కి చేరుకుని కంకణాల రామ్మోహన్రావు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.



# సర్వేపల్లి లో టిడిపి జెండా ఎగుర వేయాలి.

### యువతకు యువ నేత సోమిరెడ్డి పిలుపు.

**ముత్తుకూరు, ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్** సర్వేపల్లి నియోజకవర్గం లో టిడిపి జెండా ఎగురవేయాలని రానున్న శాసనసభ ఎన్నికల్లో తెలుగు సత్తా చాటి పార్టీని గెలిపించాలని సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన తెలుగు యువతతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. యువతతో రాబోయే ఎన్నికలను ఉద్దేశించి అనేక అంశాలపై సమీక్ష చేశారు. పార్టీ గెలుపు కోసం, సర్వేపల్లి లో పసుపు జెండా ఎగరవేయడం కోసం యువత కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత ముఖ్యంగా యువతపై ఉందని తెలియజేశారు. యువకులకు, నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కరి తెలియచేయాలని ఆదేశించారు. ఎన్నికల్లో పార్టీ కోసం కృషి చేస్తే యువకులందరికీ తగిన అవకాశాలు వస్తాయని తెలిపారు. పార్టీ జాతీయ జనరల్ సెక్రెటరీ నారా లోకేష్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో యువకులకు మంచి అవకాశాలు ఇచ్చే విధంగా కార్యచరణ సిద్ధం చేస్తున్నారని తెలియజేశారు. ప్రతి ఒక్క కార్యకర్తకి తగిన గుర్తింపు, అవకాశాలు ఇచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. కృష్ణపట్నం పోర్టు



కంటైనర్ టెర్మినల్ తరలింపును ఖండిస్తూ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పినట్లుగా 15 రోజులలో పోర్టు యాజమాన్యం కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణ చేయకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# సర్వేపల్లి లో టిడిపి జెండా ఎగుర వేయాలి.

### యువతకు యువ నేత

### సోమిరెడ్డి పిలుపు.

**ముత్తుకూరు, ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్** సర్వేపల్లి నియోజకవర్గం లో టిడిపి జెండా ఎగురవేయాలని రానున్న శాసనసభ ఎన్నికల్లో తెలుగు సత్తా చాటి పార్టీని గెలిపించాలని సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన తెలుగు యువతతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. యువతతో రాబోయే ఎన్నికలను ఉద్దేశించి అనేక అంశాలపై సమీక్ష చేశారు. పార్టీ గెలుపు కోసం, సర్వేపల్లి లో పసుపు జెండా ఎగరవేయడం కోసం యువత కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత ముఖ్యంగా యువతపై ఉందని తెలియజేశారు. యువకులకు, నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కరి తెలియచేయాలని ఆదేశించారు. ఎన్నికల్లో పార్టీ కోసం కృషి చేస్తే యువకులందరికీ తగిన అవకాశాలు వస్తాయని తెలిపారు. పార్టీ జాతీయ జనరల్ సెక్రెటరీ నారా లోకేష్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో యువకులకు మంచి అవకాశాలు ఇచ్చే





విధంగా కార్యచరణ సిద్ధం చేస్తున్నారని తెలియజేశారు. ప్రతి ఒక్క కార్యకర్తకి తగిన గుర్తింపు, అవకాశాలు ఇచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ తరలింపును ఖండిస్తూ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పినట్లుగా 15 రోజులలో పోర్టు యాజమాన్యం కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణ చేయకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


### అంబేద్కర్ నగర్లో జనసేన.... బాబు భవిష్యత్ గ్యారెంటీతో

### జనసేన గడపగడపకు

**డక్కిలి మేజర్ న్యూస్ :** డక్కిలి మండలం అంబేద్కర్ నగర్ లో జనసేన వెంకటగిరి సమన్వయకర్త గూడూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జనంలోకి జనసేన, బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగన్ పాలనలో అభివృద్ధి లేదన్నారు. అంబేద్కర్ నగర్లో డ్రైనేజ్, సిమెంట్ రోడ్లు, వీధిలైట్లు లేకుండా ఉన్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వ ఇంటి స్థలాలు, ఇల్ల నిర్మాణం ఇవ్వలేదనివారు ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు సమస్య పరిష్కారం కావాలంటే జనసేన టిడిపికి ప్రజలు అధికారం ఇవ్వాలన్నారు, మీరు పార్టీల ఉమ్మడి ప్రణాళికతో వారు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డక్కిలి జనసేన అధ్యక్షులు మనుబోలు సాయి, బండారు వెంకటేశ్వర్లు,



సుధీర్,బొనిగిలా వెంకటేశ్వర్లు,నాఊరు హరీష్,రాజేష్,అన్వేష్,జంగిటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలతో పేదలకు ఆర్థికాభివృద్ధి.

**ముత్తుకూరు ఫిబ్రవరి 13( మేజర్ న్యూస్)** ప్రభుత్వ పథకాలతో పేదలు ఆర్థిక అభివృద్ధి సాధించినారని మండల ఎంపీపీ గండవరం సుగుణ అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని మండల ప్రజా పరిషత్ అధికారులు నిర్వహించినారు. జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిపై ఎంపిపి సమీక్ష నిర్వహించారు. ఐదు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని మండల ప్రజాపరిషత్ పాలకవర్గం హర్షం వ్యక్తం చేసింది . ఈ సమావేశంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు



### ఆరోగ్యమే మహాభాగ్యం

### - పో ర్టు సి ఓ ఓ రాజన్ బాబు



**ముత్తుకూరు ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్)** కృష్ణపట్నం పోర్టు సి ఓ ఓ రాజన్ బాబు ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. మంగళవారం కృష్ణపట్నం పోర్టు గోపాలపురం లోని సివిఆర్ కాంప్లెక్స్ హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నారాయణ హాస్పిటల్ వైద్యుల సహకారంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారని పోర్టు సీఈవో తెలిపారు. ఉద్యోగులు కార్మికుల ఆరోగ్యమే లక్ష్యంగా భావించి పోర్ట్ లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగులకు ఉచిత వైద్యం అందించి సేవలు చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉద్యోగస్తులు సుమారు 265 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, సి హెచ్ ఎస్ హెడ్ వేణుగోపాల రెడ్డి, రమేష్ బాబు, రాజేష్ రంజన్, మనోహర్ బాబు, వివిధ విభాగాల నుండి హెచ్ ఓ డి లు, కోర్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### చదువుల తల్లి జయంతి వసంత పంచమి



**కొండాపురం,మేజర్ న్యూస్ ::** చదువుల తల్లి సరస్వతి జయంతి వసంత పంచమి నేడు. ఈ సందర్భంగా పండుగ విశిష్టత గురించి సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం తెలియజేశారు. ఆధ్యాత్మిక, సంగీత, సాహిత్యాలతో పాటు సకల విద్యలకు అధిష్టాన దేవత సరస్వతి దేవి. ప్రతి ఒక్కరికి తెలివితేటలు, వాక్ సామర్థ్యం ఆ ప్రణవ స్వరూపిణి, వేదమాత వాగ్దేవి చలువే. జ్ఞాన శక్తికి స్వరూపమైన సరస్వతి జయంతి మాఘశుద్ధ పంచమి. ఈ రోజున సరస్వతి దేవిని చక్కగా అలంకరించి, శ్వేత వర్ణ పువ్వులతో పూజించి క్షీరాన్నం నైవేద్యంగా సమర్పిస్తారు. పిల్లలకు మొదటిసారిగా అక్షరాభ్యాసం చేయిస్తారు. విద్యార్థులు తమ పుస్తకాలకు పసుపు రాసి సరస్వతి ముందుంచి పూజచేసి దేవి అనుగ్రహం పొందుతారు. వివిధ వృత్తుల వారు తమ పనిముట్లను దేవి రూపంగా భావించి పూజిస్తారు. చదువుల తల్లి దీవెనలతో అపార జ్ఞానాన్ని పొందవచ్చని పురాణాలు పేర్కొంటున్నాయి.

## ఏ ఎస్ ఐ మృతి



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వై సుబ్రహ్మణ్యం గత కొద్ది రోజులుగా అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్నారు ఈ క్రమంలో కావలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు ఆయన వింజమూరు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా తదుపరి ఏఎస్ఐ గా పదోన్నతి పొంది విధులు నిర్వహించారు శాంతి భద్రతల విషయంలో తనదైన శైలిలో బాధ్యతగా వ్యవహరించారు ఈ సందర్భంగా వింజమూరు ఎస్ఐ సిహెచ్ కోటిరెడ్డి సిబ్బంది ఆయన మృతికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు

సూర్య



# వాకాడు లో 4 వ విడత వై యస్ ఆర్ ఆసరా సంబరాలు

## ఇబ్బందులు పడ్డ పొదుపు సభ్యులు

**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం లో 4 వ విడత వై యస్ ఆర్ ఆసరా సంబరాలు కార్యక్రమం లో ముఖ్య అతిధిగాశాసన మండలి సభ్యులు మేరిగ మురళీధర్ పాల్గొన్నారు. వాకాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన ఆసరా కార్యక్రమంలోపాల్గొన్న పొదుపు మహిళలు కూర్చునేందుకు కుర్చీలు కూడా తగినన్ని లేక త్రీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎంతో అభిమానంతో ఆసరా కార్యక్రమం లో పాల్గొన్న వారికీ కనీసం త్రాగు నీరు కూడా ఇవ్వలేదని పొదుపు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆసరా కార్యక్రమం నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారాని పొదుపు మహిళలు ఇంచార్జి ఏ పి ఎం, ఏరియాకో ఆర్డినేటర్ లపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పొదుపు సభ్యులు కు ఆసరా చెక్కు ను మెరిగ మురళి ధర్ అంద జేశారు. సి యం వై యస్ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి శాసనమండలి సభ్యులు మురళిధర్, వై కా పా నాయకులు, పొదుపు మహిళలు పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వాకాడు సోసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వి వెంకట రమణయ్య,



కారికాటి నిర్మల, జడ్పీటీసీ సభ్యులు రౌతు రామ కృష్ణ,వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి,వై కా పా నాయకులు బోధనపు వెంకటరత్నం,పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి,దువ్వూరు.మధు రెడ్డి,ఎంపీడీఓ తోట గోపినాథ్,ఏరియాకోఆర్డినేటర్ చంద్రబాబు, ఇంచార్జి ఏ పి ఎం మాదవి, సి సి లు, వివో ఏలు.పొదుపు సంఘాల సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు లబ్దిదారులే స్టార్ క్యాంపెయినర్లు

**ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**

**బస్ షెల్టర్ తో పాటు పలు**

**అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**రూ.70లక్షలతో ఎన్ఆర్జీయస్, జీజీఎంపీ పనులకు**

**శంఖుస్థాపన**

**సంక్షేమాభివృద్ధి కింద రూ.15.68 కోట్ల నిధులు**

**విజయీభవయాత్రకు ఘన స్వాగతం**

**పలికిన మర్రిపాడు ప్రజలు**

సంక్షేమం... అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రంలో ప్రజలందరి కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకునేందుకు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్క లబ్దిదారుడు స్టార్ క్యాంపెయినర్లుగా మారి జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవయాత్ర మంగళవారం మండల కేంద్రమైన మర్రిపాడులో నిర్వహించారు. విజయీభవయాత్రలో భాగంగా మర్రిపాడుకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి మర్రిపాడు మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీ స్థాయిలో బైక్ ర్యాలీగా మర్రిపాడు మండల కేంద్రానికి ఎమ్మెల్యేను తీసుకొచ్చిన నాయకులు అక్కడి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సాగిన ఎమ్మెల్యే మేకపాటి విజయీభవ యాత్ర మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. మర్రిపాడులో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రూ.35లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.20.80 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న రైతు భరోసా కేంద్రం, రూ.17.67కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న విలేజ్ హెల్త్ క్లినిక్ తో నిర్మించిన మిల్కింగ్ చిల్లింగ్ సెంటర్ నిర్మాణాలు పూర్తి కావడంతో ప్రారంభోత్సవాలు నిర్వహించారు. విజయీభవయాత్రలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనతో జనం గుండెల్లో జగనన్న గూడు కట్టుకున్నారని, ఆయన్ను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలోనే అన్ని పార్టీలు జతకట్టాయని, కుట్రలు, కుతంత్రాలు,



ప్రజలను మోసం చేసేందుకు సిద్దమయ్యారని, అలాంటి వారి మాటలను నమ్మవద్దని అన్నారు. జగనన్న బలం... ధైర్యం నమ్మకం ప్రజలేనని, దేవుడి దీవెనలు, ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు జగనన్న దారిదాపుల్లోకి ఆ పార్టీలు రాలేవని, 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ జెండాను రెపరెపలాడించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం జగనన్న 124 సార్లు బటన్ నొక్కారని, జగన్నన కోసం వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కాలని ప్రజలను కోరుతున్నామని అన్నారు. రేపు జరిగే ఎన్నికల్లో కుట్రలు, కుతంత్రాలతో ప్రతిపక్షాలు ప్రజలను మోసం చేసేందుకు వస్తారని, ఇచ్చిన మాటకు కట్టుబడి, చెప్పినవన్ని చేసి చూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మనమంతా అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మర్రిపాడు పంచాయతీకి ఇప్పటి వరకు గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40లక్షలు అభివృద్ధి పనుల కింద అందచేసినట్లు వివరించారు. నవరత్నాల సంక్షేమ పథకాల ద్వారా రూ.15.68కోట్లను అందచేశారని, వీటిలో నేరుగా లబ్దిదారుల ఖాతాకు రూ.11.27 కోట్లు, నాన్ డిబిటి ద్వారా రూ.4.38 కోట్లు అందచేయడం జరిగిందని అన్నారు.మర్రిపాడుకు వైఎస్సార్ జలకళ పథకం ద్వారా ఇప్పటి వరకు 26 బోర్లకు రూ.10లక్షలు అందచేయడం జరిగిందని, ఎన్ఆర్జీయస్ ద్వారా రూ.1.28 కోట్లు అందచేయడం జరిగిందని, ఎంపీ నిధుల కింద రూ.5 లక్షలతో అభివృద్ధి పనలు నిర్వహించినట్లు తెలిపారు. జగనన్న లే అవుట్ల ద్వారా 49 మంది, స్వంత స్థలం కలిగిన వారికి 8 మంది లబ్ది చేకూరినట్లు వివరించారు. విద్యాభివృద్ధి కోసం జగనన్న 25 మంది వ్యిద్యార్థులకు ట్యాబ్ లు అందచేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు మర్రిపాడులో అందచేసిన సంక్షేమ పథకాల డిస్ ప్లే ఫ్లెక్స్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి భవిష్యత్తులో మర్రిపాడు ప్రజలు కోరిన అభివృద్ధి పనుల గురించి ఫ్లెక్స్ ను ఏర్పాటు చేసి రానున్న ప్రభుత్వంలో వీటిని తప్పక పూర్తి చేస్తామని ప్రజలకు హామి ఇచ్చారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం, ఎన్ఆర్జీయస్ ద్వారా మంజూరు అయిన రూ.70లక్షల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన కార్యక్రమాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బొర్రా వెంకట సుబ్బారెడ్డి మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు జె సి ఎస్ మండల కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి దగ్గర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్ ఫలితాలలో కృష్ణ చైతన్య హవా.

**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:**2024 జెఇఇ మెయిన్స్ ఫలితాలలో కృష్ణ చైతన్య కళాశాల ఐన్ స్టీన్ క్యాంపస్ విద్యార్థులు అద్భుతమైన పర్సంటైల్స్ ను సాధించి, కృష్ణ చైతన్య కళాశాలలకు సాటి లేదని చాటి చెప్పారు.కృష్ణ చైతన్య కళాశాల ఐన్ స్టీన్ క్యాంపస్ నుండి హర్షవర్ధన్, జాతీయస్థాయిలో 99.82 పర్సంటైల్స్ సాధించి, ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రతాప్ నాయుడు జాతీయ స్థాయిలో స్థాయిలో 99.42 పర్సంటైల్స్, విక్రమ్ 97.27 పర్సంటైల్స్, దివ్యశ్రీ జాతీయ స్థాయిలో 97.18 పర్సంటైల్స్ ను, జ్యోతిర్మయి 97.08 పర్సంటైల్స్ ను విజయం సాధించారు. ఒకే క్యాంపస్ నుంచి 95 పర్సంటైల్ పైన 11 మంది విద్యార్థులు,91 పర్సంటైల్ పైన 21 మంది విద్యార్థులు విజయం సాధించారు. అద్భుత పర్సంటైల్స్ సాధించిన విద్యార్థులను, కృష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, డైరెక్టర్ రానా ప్రమోద్ రెడ్డి పుష్పగుచ్చాలిచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, శిరీష్ బాబు, రాంగోపాల్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## కంప్యూటర్ కరుణకు 15వ తేదీ తుది గడువు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బోదవాడ సొసైటీకి రికార్డులకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు కంప్యూటర్ కరుణకు సొసైటీ అధ్యక్షులు నారపురెడ్డి సుబ్బారెడ్డి ఉదయగిరి బ్రాంచ్ సూపర్వైజర్ బి సురేందర్ రెడ్డి సీఈఓ సుధాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సొసైటీలో 300కు పైగా ప్రార్ధన కలిగి సభ్యులు వారి ఆధార కార్డు రేషన్ కార్డు పాన్ కార్డు బ్యాంక్ అకౌంట్ జిరాక్సు రెండు ఫోటోలు తో సహా ఈనెల 15 తేదీ లోపు బోదవాడ సొసైటీ కార్యాలయానికి సమర్పించాలని తెలియజేశారు. ప్రభుత్వ నియమాలను పాటించాలని వారు కోరారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఎస్ ఆర్

## కళాశాల ఘన విజయం



**ముత్తుకూరు, ఫిబ్రవరి 13( మేజర్ న్యూస్)** జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఎస్ ఆర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఈ నేపథ్యంలో మంగళవారం కళాశాల యాజమాన్యం ఫలితాలు వివరాలు తెలిపింది. అత్యుత్తమ ఎన్ టి ఏ స్కోర్ సాధించిన విద్యార్థులు శివ సాత్విక్ 98.12 , చరణ్ తేజ 96.55, లక్ష్మీ యశ్వంత్ 96.41 పర్సీఎంటైల్ సాధించడం జరిగింది. అదేవిధంగా మరో 50 శాతం మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ క్వాలిఫై అయినారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వరద రెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి ,సంతోష్ రెడ్డి, జిఎం రాజేంద్రప్రసాద్, డీజీఎం గోవర్ధన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, డీన్ కృష్ణరెడ్డి , ప్రిన్సిపల్స్ అమరేంద్ర రెడ్డి, జయ ప్రకాష్ ,సుబ్బారెడ్డి, కిరణ్ కుమార్ ,కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలను చదివిద్దాం రక్షిదాం .

## మాలకొండా రెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** సరోజినీ నాయుడు జయంతి సందర్భంగాసమాజము లో బాలికలను చదివిద్దాం రక్షిదాం కార్యక్రమాన్ని పాఠశాల వారు నిర్వహించారు. కావలి పట్టణం లోని వెంగయ్యగారిపాలెం అంగన్వాడి కేంద్రం లో స్వాతంత్ర్య సమరయోధులు మాజీగవర్నర్ సరోజినీనాయుడు జయంతి పురస్కరించుకొని, జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మంగళవారము బాలికలను చదివిద్దాం రక్షిదాం అనే అంశము పై అవగాహన కార్యక్రమము నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా యం.మాలకొండారెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ, బేటీ బచావో బేటీ పడావో అనే అంశము పై అవగాహన పెంచుకోని బాలిక విద్యాను ప్రోత్సహించాలని కోరారు. బాల బాలికలు బడి బయట తిరగకుండా ఉన్నత విద్య ను అభ్యసించాలని కోరారు . మహిళా మూర్తులు మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ , దుర్గబాయి దేశ్ ముఖ్ , సరోజినీ నాయడు , పండిట్ విజయ లక్ష్మీ లాంటి ఎందరో మహిళా మూర్తులనుస్పూర్తి గా తీసుకోని మహిళలు , బాలికలు ఉన్నతంగా ఎదగాలని కోరారు . బాలికలకు హెల్ప్ లైన్ 1098 , మహిళలకు 181 వినియోగించుకొని రక్షణ పొందాలని కోరారు . ఈ కార్యక్రమము లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయరాలు యస్. పద్మ , పాఠశాల ఉపాధ్యాయురాలు యు . రాజేశ్వరి మరియు అంగనివాడి టీచర్ కె . శ్రీకళ ఇతరలు పాల్గొన్నారు .

# 374 కోట్లతో జెడ్పి అంచనాల బడ్జెట్ కు ఆమోదం



... ప్రకటించిన ఆనం అరుణమ్మ



**... అత్యవసర సమావేశంలో పలు అంశాలకు ఆమోదం**

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**2024- 25 సంవత్సరాలకు సంబంధించి 374కోట్ల రూపాయలతో జిల్లా పరిషత్ అంచనాల బడ్జెట్ ఆమోదించినట్టు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ చెప్పారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 2024- 2025 సంవత్సరాలకు బడ్జెట్ సంబంధించి జిల్లా పరిషత్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ప్రవేశపెట్టిన అంచనాల బడ్జెట్ ను సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ 2023-24 సంవత్సర సవరణ బడ్జెట్ మరియు 2024- 25 సంవత్సరపు అంచనాల బడ్జెట్ ను ఈ సమావేశంలో సభ్యులు ఆమోదించారు. 2022-2023 సంవత్సరం నికరములు 157 కోట్ల 89లక్షల 5వేల 479 రూపాయలుకాగా దానిలో 161కోట్ల 5లక్షల2వేల109 రూపాయలుగా ఉన్నాయి. 2023-2024 సంవత్సరం బడ్జెట్ అంచనాలు 366కోట్ల 89లక్షల65 వేల440 రూపాయలు కాగా వ్యయం 326 కోట్ల 36లక్షల91వేల300 రూపాయలుగా ఉంది. 2023-2024 సవరణ అంచనాలు 348కోట్ల 20లక్షల 48వేల30 రూపాయలు కాగా వ్యయం 281కోట్ల 25లక్షల70వేల200రూపాయలు ఉన్నాయి. 2024-2025 బడ్జెట్ అంచనాలు 374కోట్ల43లక్షల 4వేల 480 రూపాయలు కాగా వ్యయం 297కోట్ల రూపాయల 41లక్షల 48వేల290 రూపాయలతో ఆమోదించారు. జిల్లా పరిషత్ సమావేశ ఆమోదించిన బడ్జెట్ ను జిల్లా ఇన్ ఛార్జి మంత్రి మరియు జిల్లా మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి నిధులు సాధించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో సాగునీటి అవసరాల కోసం సోమశిల హై లెవెల్ కెనాల్ నిర్మాణం పూర్తి చేయడానికి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. అలాగే జిల్లాలో వెనుకబడి ప్రాంతాలైన ఉదయగిరి ఆత్మకూరు ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవలే ఉదయగిరి ప్రాంతంలో 1కోటి 20లక్ష రూపాయలతో ఎనిమిది త్రాగునీటి ఆర్వో ప్లాంట్లను మంజూరు చేశామని అని చెప్పారు. జిల్లాలోవికలాంగులకు అవసరమైన మూడు చక్రాల వాహనాలు జిల్లా పరిషత్ నుండి మంజూరు చేస్తామని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తి చేసిన వాటికి బిల్లులు చెల్లించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కెన్నమనాయుడు, డిప్యూటీవ్ సీఈవో చిరంజీవి, జడ్పిటిసిలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

# గిరిజనులకు సీఎం జగన్ ఉద్ధరించింది ఏమీ లేదు.

**16 సంక్షేమ పథకాలను రద్దు చేశారు రాష్ట్ర టిడిపి కార్యదర్శి మొగిలి కల్లయ్య.**

**కావలి మేజర్ న్యూస్**: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో గిరిజనులకు ఎంతో చేశానని పత్రికలు మాత్రమేచెప్పడం పరిమితం అని రాష్ట్రాన్ని దాచుకోవడం, దోచుకోవడం మాత్రమే జరిగిందని, గిరిజనులను ఉద్ధరించింది ఏమీలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య విమర్శించారు. మంగళవారం కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి ఆదేశాలతో కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, నాలుగున్నర ఏళ్లుగా ఈ రాష్ట్రం దుర్మార్గుల పాలన సాగించారని ప్రతి ఒక్క సామాన్య మానవుడు కూడా ప్రశాంతంగా ఉండిన దాఖలు లేవని ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలను నమ్మించి ఓటువేసి మోసపోయారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ను విడుదల చేస్తానని అబద్ధాలతో రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని, నిరుద్యోగులు ఉద్యోగం లేక అర్ధాగలితో అలమటించే పరిస్థితి జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చారని, తెలుగుదేశం ప్రభుత్వంలోని రాష్ట్ర అభివృద్ధి జరిగిందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కి దళిత గిరిజనులకు ద్రోహం చేసి అవమానపరిచారని గుండుగీసి, హత్యలు చేసి డోర్ డెలివరీ చేసి ఈరోజు పెద్ద అంబేద్కర్ విగ్రహం పెడితే పాపాలు మాసిపోతాయా... అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో వైసీపీకి దళిత గిరిజనులు ఓటు వేస్తారా... అని ప్రశ్నించారు. దళిత గిరిజనులు తమ మనస్సాక్షిని ప్రశ్నించుకోవాలని, ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు నిద్ర పోకూడదని తెలిపారు. గిరిజనులకు తీరని ద్రోహం చేస్తూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను



నిధులు నిర్వీర్యం చేస్తూ, ఆ నిధులను నవరత్నాల పేరుతో అందరికీ పంచడం ఎంతవరకు సమంజసమని.. ఆయన ప్రశ్నించారు అందరికీ ఇచ్చేవి గిరిజనులకి ఇస్తే ప్రత్యేక చట్టం ఎందుకని ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రతిపాదించిన హక్కులను గిరిజనులు అడుగుతున్నారు. తప్ప ఇసుక అక్రమ వ్యాపారంలో వాటా అడగడం లేదని బుషికొండలో వాటా అడగడం లేదని ఆయన తెలిపారు. గిరిజన హక్కులను కాలు రాసిన జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగబద్ధమైన పదవికి ఎలా అర్హుడు అవుతాడని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో 35 లక్షల మంది గిరిజనులు ఉంటే వారికి సంబంధించిన 16 సంక్షేమ పథకాలు రద్దుచేసి గిరిజనుల కడుపు కొట్టి జగన్ రెడ్డి గిరిజనకు ద్రోహం చేశాడని రాష్టం లో గిరిజనులు మొత్తం ఏకమై ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గుండ్లపల్లి మురళి, శివ, అంబటి కిషోర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పువ్వాడి వెంకటేశ్వర్లు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గత 30 సంవత్సరాల నుంచి ఉపాధ్యాయుని వృత్తిలో ఉంటూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ లో ఒక సామాన్య కార్యకర్తగా ఉండి అంచెల అంచెలుగా ఎదిగి మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర కౌన్సిల్గా, ప్రస్తుతం ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపికైన పువ్వాడి వెంకటేశ్వర్లుకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బూచి మధుసూదనరావు తమ హర్షాన్ని వ్యక్తం పరిచారు. అనంతరం పువాడి వెంకటేశ్వర్లు "సూర్య" దినపత్రిక తో మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కావలి డివిజన్ స్థాయిలో ఈ పదవి మొదటిసారి అని తనకు ఎంతో సంతోషంగా ఉందనితెలిపారు. అలాగేఉపాధ్యాయుల సమస్యలపై పోరాడేందుకు ఎక్కువ బాధ్యతను పెంచింది అని వారు తెలిపారు. అంతేకాకుండా ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వాలతో రాజీలేని పోరాటాన్ని సాగిస్తామని తోటి ఉపాధ్యాయులతో ఉండి వారి సమస్యలను తెలుసుకొని సమస్యలను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. గతంలో కూడా ఉపాధ్యాయులు కు రావలసిన బకాయిల విషయంలోనూ పిఎఫ్ లో విషయంలోనూ టీచర్స్ కౌన్సిలింగ్ విషయంలో కూడా ఉపాధ్యాయుల పక్షాన నిలబడి అధికారులతో సమన్వయం చేసి సమస్యలు తలెత్తకుండా చూసామని తెలిపారు.

## జనసేన యువ నాయకుడు సిద్దు ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో పవన్ కళ్యాణ్ అభిమాని జనసేన నాయకులు సిద్దు గత కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు సేవ చేస్తూ ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ప్రజలకు అండగా ఉంటున్నాడు. అంతేకాకుండా పవనన్న క్యాంటీన్ పెట్టి 567 రోజులు కావలి ఏరియా వైద్యశాలలో పేషెంట్లు తరఫున వచ్చిన పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే జనంలోకి జనసేన అనే కార్యక్రమాన్ని పెట్టి 154 రోజులు బలోపేతం చేసి యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చు అనే సందేశాన్ని యువతకు పంపించాడు. 8 బహిరంగ సభలు నిర్వహించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లో తీసుకెళ్లి వాళ్ళకి తెలియజేస్తూ, ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి ,అరాచకాల గురించి ప్రజలకు వివరిస్తూ యువత మేలుకో, అని కార్యక్రమ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగింది. అనేక మండల కేంద్రంలో యువతను చైతన్య పరుస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఒక్కసారి జనసేన కి అవకాశం ఇవ్వాలని అవినీతి రహిత పాలన అందించేందుకు మా నాయకుడు పవన్ కళ్యాణ్ సిద్ధంగా ఉన్నారని సిద్దు తెలిపారు.